

మార్చి 3, 4, 5వ తేదీలలో పల్స్‌పోలియో

● డీఎండ్ హెచ్‌ఓ డాక్టర్ నాగరాజు



మాట్లాడుతున్న డీఎండ్ హెచ్‌ఓ డాక్టర్ నాగరాజు

కడప(కలెక్టరేట్) జనవరి 5: రెండేళ్ల తరువాత మార్చి 3,4,5 తేదీలలో జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత వైద్యాధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ నాగరాజు ఆదేశించారు. సోమవారం డీఎం అండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరకుమార్ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ పల్స్‌పోలియో కార్యక్రమంపై వైద్యాధికారులతో వర్క్ షాపు కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా డీఎండ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ 0-5 సంవత్సరాల ప్రతి బిడ్డకు పల్స్‌పోలియో చుక్కల మందు అందేలా కృషి చేసి పోలియోను పారద్రోలాలన్నారు. కార్యక్రమంలో సర్వేలైన్ మెడికల్ ఆఫీసరు డాక్టర్ భార్గవి, డాక్టర్లు శాంతికళ, శశిభూషణ్ రెడ్డి, రవిబాబు, ఖాజా మొహిద్దీన్, రమేష్‌రెడ్డి, డెమో రమణమ్మ, మునిరెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒకటవ తేదీనే వేతనాలు చెల్లించాలి


ఆర్టీపీపీలో వేతనాల కోసం ధర్నా నిర్వహిస్తున్న ఉద్యోగ కార్మికులు

ఎర్రగుంట్ల, ఫిబ్రవరి 5: ప్రతి నెలా ఒకటవ తేదీనే వేతనాలు చెల్లించాలని ఆర్టీపీపీలో ఉద్యోగ కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఏపీ జెన్‌కోలో పనిచేస్తున్న విద్యుత్ కార్మికులందరికీ 5వ తేదీ వచ్చినా ఇప్పటి వరకు వేతనాలు చెల్లించకపోవడం అన్యాయం అని.. జీతాలు లేక తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలు సక్రమంగా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

ఆరు సూత్రాలతో ఎన్నికలకు సిద్ధం

● కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసిరెడ్డి

వేంపల్లె, ఫిబ్రవరి 5: పంచముఖ వ్యూహం, ఆరు సూత్రాల కార్యక్రమంతో రాబోవు సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో చెప్పడం, గతం లో కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేయడం, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏమి చేస్తుందో చెప్పడం, పార్టీని సంస్థాగతంగా పటిష్టపరచడం అనే పంచముఖ వ్యూహాలతో కాంగ్రెస్ ఎన్నికలను ఎదుర్కొంటుందని తులసిరెడ్డి వివరించారు. రూ.3లక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీ, రూ.500కే వంట గ్యాస్ సిలిండర్, ప్రతి నిరుపేద కుటుంబానికి నెలకురూ.6వేలు ఆర్థికసాయం, ప్రత్యేక హోదా అమలు, రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్, పోలవరం ప్రాజెక్టు పూర్తి, విభజన చట్టంలోని అన్ని అంశాలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.

సమస్యలను సత్వరం పరిష్కరించాలి


● జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్

కడప(కలెక్టరేట్), ఫిబ్రవరి 5: స్పందనలో ఫిర్యాదులు చేసే అర్జీదారులను కార్యాలయాల చుట్టూ పదేపదే తిప్పుకోకుండా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ జి.గణేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో స్పందన కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి బాధితులు తమ విన్నపాలను జాయిం ట్ కలెక్టర్, అధికారులకు అందజేశారు. విన్నపాలను పరిశీలించిన జేసీ, అధికారులు తదుపరి చర్యల నిమిత్తం సంబంధితశాఖల అధికారులకు సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు వెంకటరావు, యదుభూషణ్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఆనంద్ నాయక్, వీరన్న, నాగేశ్వరరావు, కృష్ణయ్య, డాక్టర్ నాగరాజు, దుర్గాప్రసాద్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జేసీ గణేష్ కుమార్

నెక్ట్స్ సీఎం చంద్రబాబే..!

● ఫిక్స్ అయిన పులివెందుల వాసులు
● జగన్ అడ్డాలోనే జోరుగా బెట్టింగ్
● స్థలాలు, భూములను తాకట్టుపెట్టి పందేలు
● ప్రొద్దుటూరులో కాస్కో అంటున్న టీడీపీ



సీఎం జగన్ సినిమా అయిపోయినట్లు సొంత గడ్డ వాసులే కనిపెట్టేశారా.. జగన్‌లో వైఎస్‌ను చూసుకుంటున్న జనానికి జగన్ నాలుగున్నర సంవత్సరాల పాలనా వ్యవహార శైలిపై క్లారిటీ వచ్చిందా.. దివంగత వైఎస్ వేరు.. జగన్ వేరు అనే అంచనాకు రాష్ట్ర ప్రజలే కాదు.. ఆయన సొంతగడ్డ పులివెందుల వాసులు వచ్చినట్లు చెబుతున్నారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనపై తీవ్ర వ్యతిరేకత ఉందని.. జగన్ సినిమా అయిపోయిందని పులివెందుల వాసులు కూడా ఫిక్స్ అయినట్లున్నారు. ఈ వాదనకు బలం చేకూరుస్తూ.. నెక్ట్స్ సీఎం చంద్రబాబే అంటూ సీఎం సొంత నియోజకవర్గంలోనే ఇప్పుడు పందేలు కాయడం హాట్‌టాపిక్‌గా మారింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల, అభ్యర్థుల ఖరారు, ఎన్నికల మేనిఫెస్టో, ప్రచారశైలి, జన స్పందన అంచనా వేసి ఇప్పటి దాకా గెలుపోటములపై బెట్టింగ్‌లు నిర్వహించేవారు. అయితే ఈసారి జరగనున్న ఎన్నికలకు ఇప్పటి నుంచి బెట్టింగ్ నిర్వహిస్తుండడం చర్చనీయాంశంగా మారింది.



(కడప - ఆంధ్రజ్యోతి): దివంగత వైఎస్ఆర్ సంక్షేమం అభివృద్ధితో పాటు జనాలను కలిసేందుకు ప్రాధాన్యతనిచ్చేవారంటారు. సొంత జిల్లాకు ఎప్పుడు వచ్చినా పార్టీ కోసం కష్టపడే నేతలను ఆయనను కలిసేందుకు వచ్చిన జనాలతో కలిసి వారి సాదక బాదకాలు వినేవారు. జగన్ కూడా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలన తెస్తానని చెప్పడంతో జనం నమ్మారు. అయితే వైఎస్ పాలనకు జగన్ పాలనకు పొంతనే లేదంటూ చెప్పుకొస్తారు. జగన్ సీఎం అయినప్పటి నుంచి రాజకీయ ప్రత్యర్థులను టార్గెట్‌చేసి ఇబ్బందులకు గురి చేస్తుండగా.. ఇక ఆయన సైన్యం జిల్లాలో భూకబ్జాలు, ఇతర అక్రమాలకు తెర లేపింది. వైసీపీ పాలన అంటేనే జనం భయం భయంగా బతికేస్థాయికి వచ్చారు. ఇది రాష్ట్రంలోనే కాదు.. పులివెందులలో కూడా ఇదే పరిస్థితి ఉందంటారు. అందుకే జగన్ ఇక రాడని జనం డిసైడ్ కాగా, పులివెందులలో కూడా నెక్ట్స్ సీఎం చంద్రబాబే అని ఫిక్స్ అయి పందేలు కాస్తున్నట్లు జోరుగా చర్చ జరుగుతోంది.

సీఎం జగన్ అడ్డాలో.. జోరుగా పందేలు

పులివెందుల పేరు వింటేనే వైఎస్ కుటుంబానికి అడ్డా.. 2004 ఎన్నికలకు ముందు ఉమ్మడి జిల్లాలో టీడీపీ తనదైన స్థానాలను దక్కించుకుంది. 2004, 2009, 2014 ఎన్నికల్లో 1, 2 సీట్లకే పరిమితమైంది. అయితే 2019 ఎన్నికల్లో రాజశేఖర్‌రెడ్డి కొడుకు, మన జిల్లా వాసి అని ప్రజలు ఫిక్స్ కావడం.. జగన్ కూడా ఒక్క చాన్స్ పేరుతో పిలుపు నివ్వడంతో అన్ని పార్లమెంటు స్థానాలను దక్కించుకున్నారు. అయితే ఇప్పుడు ఆ పరిస్థితి లేదంటున్నారు. సీఎం జగన్ సొంత గడ్డలోనే నెక్ట్స్ సీఎం చంద్రబాబు అని బెట్టింగ్ కాయడం పట్ల జోరుగా చర్చ నడుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా జగన్ పాలనపై ఎలా వ్యతిరేకత ఉందో.. పులివెందులలో కూడా అలాగే ఉన్నట్లు చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ మళ్లీ సీఎం కాలేదు, నెక్ట్స్ సీఎం చంద్రబాబు అనే ఫిక్స్ అయినట్లు చెబుతున్నారు. వైనాట్ 175 అనుకున్నప్పటికీ సొంతూరులోనే అంత సీన్ లేదు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబే సీఎం అంటూ పులివెందుల నియోజకవర్గంలో జోరుగా పందాలు కాస్తున్నారు. తొండూరు మండంలోని బూచుపల్లెకు చెందిన ఓ నేత నెక్ట్స్ సీఎం చంద్రబాబే అంటూ రూ.40 లక్షలు పందెం కాయగా, లేదు జగనే అంటూ ప్రత్యర్థులు ముందుకు వచ్చారని చెబుతారు. చివరికి గ్రామస్తుల వద్ద అగ్రిమెంటు రాయించుకుని ఎన్నికల్లో ఎవరు గెలిస్తే వారికి ఆస్తులు ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారంటారు.

కోడ్ భాషతో.. జగన్‌సేన బెట్టింగ్

పులివెందుల వాసుల్లోనే మళ్లీ జగన్ రాలేడనే అభిప్రాయం ఉంది. కడప జిల్లా వ్యాప్తంగా స్థలాలు సెంటు ప్రకారం అమ్మకాలు జరుగుతాయి. పులివెందుల నియోజకవర్గంలో మూర చొప్పున అమ్ముతారు. పులివెందుల, వేంపల్లె, వేముల ప్రాంతాల్లో ఈ విధంగా అమ్ముకొస్తారు. భవిష్యత్తు రాజకీయాలను ఈ ప్రాంత వాసులు ముందస్తుగా అంచనా వేస్తారు. అందుకేనేమో నెక్ట్స్ సీఎం చంద్రబాబే అని ఫిక్స్ అయి పందాలు కాస్తున్నారని చెబుతారు. పులివెందులలో రియల్ ఎస్టేట్‌కు కీ రోల్‌గా ఉన్న మరొకరు వైఎస్ సామ్రాజ్యానికి అనుకూలంగా ఉన్న మరో ముగ్గురు రియల్టర్లు నెక్ట్స్ సీఎం చంద్రబాబే అనే బెట్టింగ్‌కు తెరలేపి.. వారి ప్లాట్లను బెట్టింగ్‌లో పెడుతున్నట్లు సమాచారం. మొత్తానికి తొండూరు, పులివెందుల, వేంపల్లెలలో నెక్ట్స్ సీఎం చంద్రబాబే అన్న ఉద్దేశ్యంతో జగన్ సేనకు తెలియకుండా కోడ్ భాషతో బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు.

ప్రొద్దుటూరులో రూ.కోట్లల్లో...

క్రికెట్ బెట్టింగ్‌కు ప్రొద్దుటూరు పేరుగా ఉండేది. అయితే స్టేట్‌లో టీడీపీనే గెలుస్తుందని జోరుగా పందేలు కాస్తున్నట్లు చెబుతున్నారు. జిల్లాలో ఎన్నికల బెట్టింగ్‌లో కొందరు మాజీ ఎమ్మెల్యేలు సిద్ధహస్తులుగా పేరొందారు. వారితో పాటు ఈసారి సర్వే టీం సహాయంతో ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ, వైసీపీల గెలుపుపై పందేలు కాస్తున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయలు పందేలు కాసినట్లు తెలిసింది. రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని... ఎవరైనా పందేలు కాసేవారంటే కాస్కోండంటూ టీడీపీ శ్రేణులు సవాల్ విసురుతుండగా.... కొందరు బెట్టింగ్ రాయుళ్ల పెద్దఎత్తున పందేలకు పిలుస్తున్నారు.

అయితే వైసీపీ శ్రేణులు పందెం కాసేందుకు ముందుకు రావడం లేదని చెబుతున్నారు. చివరకు కనీసం వైసీపీ గెలవడం కాదు... 70 సీట్లు కూడా రావంటూ బెట్టింగ్‌కు దిగుతున్నట్లు సమాచారం.

పది నెలల్లో రెట్టింపు డబ్బులిస్తాం..

● మాటల గారడీతో ఓ కంపెనీ మాయాజాలం
● రూ.100 కోట్లు వసూళ్లు
● మూడు నెలల్లో అడ్రస్సు గల్లంతు
● బలైపోయిన మధ్యతరగతి కుటుంబాలు



మైదుకూరు, ఫిబ్రవరి 5: మీరు ఇచ్చిన డబ్బుతో ఇతర చోట్ల పెట్టుబడులు పెట్టి.. కొద్ది నెలల్లోనే రెట్టింపు డబ్బులిస్తాం.. అంటూ మాటల గారడీతో మధ్య తరగతి ప్రజలను నమ్మిం చారు.. కొంత కాలం చెప్పినట్లుగానే పక్కాగా డబ్బులు ఇచ్చారు. ఇది ఆ నోట ఈ నోట పడింది... వాళ్లకు ఇంత డబ్బులు వచ్చాయి.. వీళ్లకు ఇంత మొత్తం వచ్చిందంటూ జోరుగా ప్రచారం సాగింది. దీంతో ఉమ్మడి కడప జిల్లాలో దాదాపు 5వేల మందికిపైగా దాదాపు రూ.50 కోట్ల నుంచి 100 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టారు. ఈ నేపథ్యంలో ఆ సంస్థ నుంచి వస్తున్న డబ్బులు ఒక్కసారిగా ఆగిపోయాయి. పెట్టుబడి పెట్టిన వారిలో ఆందోళన మొదలైంది. అంతే సంస్థ ఉన్న కర్ణాటకు వెళ్లి చూస్తే.. బోర్డు తిప్పేశారు. దీంతో బాధితులు లబోదిబోమంటూ ఆవేదన వెల్లబోసుకున్నారు.

కర్ణాటకు చెందిన ఓ కంపెనీ గత ఏడాది రాష్ట్రంలో అడుగుపెట్టింది. కంపెనీ ప్రతినిధులందరూ ఓ బృందంగా ఏర్పడి రియల్ ఏస్టేట్ చేస్తున్నాం.. మా వద్ద ప్లాట్ కొన్నవారికి ప్లాట్‌తో పాటు నెల నెల క్యాష్‌బ్యాక్ రూపంలో డబ్బులు ఇస్తాం.. ప్లాట్ కొనలేని వారు లక్ష కడితే పది నెలల్లో మరో లక్ష అదనంగా ఇస్తామని ఆశ చూపి నమ్మబలికారు. అంతేగాక మొదట కొంత మంది చేత కట్టించుకొని నెల నెల డబ్బులు బోనస్ కింద ఇస్తూ వచ్చారు. ఇలా ప్రజల్లో నమ్మకం ఏర్పరుచుకున్నారు. దీంతో చాలా మంది పెట్టుబడులు పెట్టారు. వీరిలో చదువుకున్న వారు, చదువుకోని వారు, ఉద్యోగులు, నిరుద్యోగులు, వ్యాపారులు ఉన్నారు.

కంపెనీ ఒక సాఫ్ట్‌వేర్‌ను తయారు చేసి ప్రతి ఒక్కరికి ఐడీలు క్రియేట్ చేసి, కేవలం మూడు నెలల కాలం పెట్టుబడిదారులకు నెల నెల డబ్బులు వేశారు. దీంతో చాలా మంది తమ ఇళ్ల స్థలాలు, కుదవలకు పెట్టి, మరికొందరు వడ్డీలకు డబ్బులు తెచ్చి కంపెనీలో పెట్టుబడులు పెట్టారు. ఇలా మొదట లక్షల టర్నోవర్ చేస్తున్న కంపెనీ అనతికాలంలో కోట్ల రూపాయలను ప్రజల వద్ద నుంచి సేకరించింది. అయితే బాధితులు కొందరు కంపెనీ బ్యాంకు అకౌంటుకు వేయగా.. మరి కొందరు నగదు రూపంలో డబ్బులను ఎండీ ప్రతాప్‌కు అందించారు. ఇలా పెద్ద మొత్తంలో డబ్బులు కంపెనీ ఖాతాకి వెళ్లగానే.. సెప్టెంబరులో అందరికీ పూర్తిగా పేమెంటు నిలిపివేశారు. బాధితులు ఎందుకు పేమెంటు నిలిపివేశారని ఎండీ ప్రతాప్‌ను అడుగగా.. మా కంపెనీపై రైడింగ్ జరిగింది. తమిళనాడుకు చెందిన పోలీసులు నన్ను తీసుకుపోయి నావద్ద నుంచి రూ.10 కోట్లు తీసుకున్నారని.. ఇక కంపెనీ నడపలేనని తెలిపారు. మీరందరు ఎలాంటి దిగులు చెందవద్దని... అందరికీ అసలుతో పాటు వడ్డీలు కూడా కలిపి ఇస్తానని, డిసెంబరు 25 వరకు నాకు టైం కావాలని, నాపై కానీ కంపెనీపై కానీ ఎక్కడ ఫిర్యాదు చేయవద్దని వేడుకున్నాడు. దీంతో మనకు అసలు డబ్బులు వస్తే చాలు అనుకున్న బాధితులు గడువు కాలం వరకు మిన్నకుండిపోయారు.

గడువు తీరగానే అందరూ ఎండీ ప్రతాప్‌కు ఫోన్ చేయగా.. స్విచ్ ఆఫ్ చేసి తప్పించుకుంటూ తిరిగాడు. అటు తరువాత మధ్యవర్తులతో కేసులు పెడితే డబ్బులు రావని బాధితులకు చెప్పించడంతో చాలా మంది బాధితులు సైలెంట్ అయిపోయారు. ఇదిలా ఉండగా.. తొండూరు, వీరబల్లి మండలాకు చెందిన బాధితులు జనవరి 12వ తేదీ కర్ణాటకలోని కాటన్‌పేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సమాచారం. కాగా, మరికొంత మంది బాధితులు తమకు జరిగిన అన్యాయంపై జిల్లా ఎస్పీని కలువనున్నట్లు చెబుతున్నారు.

‘బోలే’ కష్టాలు.. తీరేదెన్నడో..?



ప్రధాన వీధిలో సాగుతున్న బోలేవార్డు పనులు

● నెలలో పనులు పూర్తిచేస్తామని ప్రారంభం
● మూడు నెలలయినా పనులు పూర్తికాని దుస్థితి
● ఏడాదిగా వ్యాపారుల జీవితాలతో ఆడుకుంటున్న మున్సిపాలిటీ
● వ్యాపారాలు లేక లబోదిబోమంటున్న వైనం

పులివెందుల, ఫిబ్రవరి 5: పులివెందులను మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం ప్రకటించింది. అందులో భాగంగా అనేక పనులు చేపట్టింది. కొన్ని పనులు సాగుతుండగా మరికొన్ని పూర్తయ్యాయి. బోలే వార్డు పనులను మాత్రం వ్యాపారులు తీవ్రంగా వ్యతిరేకించారు. తమ వ్యాపారాలు సాగవని, ఆర్థికంగా నష్టపోతామని అన్నారు. అయితే... నెలరోజుల్లో పూర్తిచేస్తామని మున్సిపాలిటీ అధికారులు ఒప్పించి పనులు మొదలు పెట్టారు. మూడు నెలలు అవుతున్నా పనులు కొలిక్కి వచ్చే పరిస్థితి కనిపించలేదు. దీంతో సత్రంబడి దగ్గర నుంచి తీసేసిన బస్టాండ్ వరకు వ్యాపారుల దుస్థితి దయనీయంగా ఉంది. బోలే వార్డు వ్యాపారుల జీవితాలను ఛిద్రం చేస్తోంది. వివరాలిలా..

పులివెందులలో సత్రంబడి దగ్గర నుంచి తీసేసిన బస్టాండ్ వరకు ప్రధాన వీధి. ఇక్కడ సిటీ తరహాలో షాపుల ముందు ఫుట్‌పాత్, టూవీలర్ పార్కింగ్, సుందరంగా ఉండే వీధిలైట్ల ఏర్పాటుతో ఆ ప్రాంతమంతా ఒకేలా ఉండేలా రూపొందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి బోలేవార్డు అని పేరు పెట్టింది. నెలరోజుల్లో పూర్తిచేస్తామని వ్యాపారులందరిని పిలిచి మున్సిపల్ అధికారులు హామీ ఇచ్చారు. దీనితో పనులు ప్రారంభానికి అందరూ సుముఖత చూపారు. ఈ మేరకు నవంబరులో పనులు మొదలయ్యాయి. కానీ కాంట్రాక్టర్లు నత్తకు నడకలు నేర్పేలా పనులు నెమ్మదిగా చేస్తున్నారు.

ఇలా అయితే దివాలా తీయాల్సిందే..

మూడు నెలలు దాటుతున్నా పనుల్లో పురోగతి లేదు. ఇప్పటికి 50శాతం కూడా పూర్తికాలేదని బోలేవార్డు వీధిలోని వ్యాపారులు వాపోతున్నారు. మూడు నెలలయినా 50శాతం పనులు కూడా పూర్తికాలేదంటే మరో మూడు నెలల పాటు పనులు సాగిస్తారా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఇంకో మూడు నెలల్లోకూడా పనులు పూర్తయ్యేలా లేవని, ఇలా అయితే తాము దివాలా తీయాల్సిందేనని వ్యాపారులు వాపోతున్నారు. మూడు నాలుగు వారాల్లో ఎన్నికల కోడ్ కూడా రానుంది. ఎన్నికల కోడ్ వస్తే పనులు ముందుకు సాగుతాయా అని వారు అధికారులను ప్రశ్నిస్తున్నారు.

ఏడాదిగా వ్యాపారాలు లేవు

బోలేవార్డు పనులు ప్రారంభం కాకముందు.. దాదాపు ఏడాది కాలంగా సత్రంబడి దగ్గర నుంచి ఆప్కో దుకాణం వరకు వ్యాపారాలు సాగలేదని చెప్పాలి. వేంకటేశ్వరస్వామి గుడి వైపు నుంచి వచ్చే వర్షపు నీరు ఆప్కో దుకాణం సమీపంలో రోడ్డు దాటాల్సి ఉంది. రోడ్డుపైనే వర్షపునీరు ప్రవహిస్తుండడంతో అక్కడ రోడ్డుకు అడ్డంగా పెద్ద బ్రిడ్జి నిర్మించారు. ఆ సమయంలో రెండు నెలలు ట్రాఫిక్ పూర్తిగా మళ్లించడంతో వ్యాపారాలు మందగించాయి. ఆ బ్రిడ్జి నిర్మించిన అనంతరం అధికారుల అంచనా మేరకు వర్షం నీరు ఆ బ్రిడ్జిగుండా వెళ్లలేదు. దీంతో వేంకటేశ్వస్వామి గుడి సమీపం నుంచి ముందుగా నిర్మించిన బ్రిడ్జి వరకు మరోపెద్ద బ్రిడ్జి నిర్మాణానికి మున్సిపాలిటీ శ్రీకారం చుట్టింది. ఈ పనులు దాదాపు ఐదు నెలలు సాగాయి. ఆ సమయంలో కూడా వ్యాపారాలు పూర్తిగా మందగించాయి. ఇలా ఏడాదికాలంగా వ్యాపారాలు సరిగా లేకపోవడంతో దుకాణాలకు అద్దెలు కూడా చెల్లించలేకపోతున్నామని వ్యాపారులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ఏదిఏమైనా ప్రధానవీధిలో వ్యాపారాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా బోలేవార్డు పనులు యుద్ధప్రాతిదికన పూర్తి చేయాలని పులివెందుల ప్రజలు కోరుతున్నారు.


బోలేవార్డు పనుల కోసం ప్రధాన వీధిలో తోలిన మట్టికుప్పలు

కొత్త కమిషనర్ అయినా వేగం పెంచేనా

బోలేవార్డు పేరుతో జరుగుతున్న పనుల కారణంగా దుమ్ముధూళితో కొందరు తమ దుకాణాలను మూతవేస్తున్నారు. పనులు జరుగుతుండడంతో దుకాణాల ముందంతా మెటీరియల్ అడ్డుగా ఉండటం, దుమ్ము కారణంగా కొనేందుకు జనం కూడా రావడం లేదని వ్యాపారులు వాపోతున్నారు. పులివెందుల మున్సిపాలిటీకి రమణారెడ్డి కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టారు. కొత్త కమిషనర్ అయినా తమ దుస్థితి చూసి పనుల్లో వేగం పెంచుతారేమోనని వ్యాపారులు ఎదురుచూస్తున్నారు.

వాటాలేసుకుని దోచుకున్న వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు

● ఒక్క పర్యాయం టీడీపీని అన్ని స్థానాల్లో గెలిపించాలి
● పాత్రికేయుల సమావేశంలో శ్రీనివాసరెడ్డి



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 5 : జిల్లాలో ఎంపీ స్థానంతో సహా ఏడు నియోజకవర్గాల్లో వైసీపీ ని గెలిపిస్తే.. ఏ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకపోగా వాటాలేసుకుని జిల్లాలోని ఇసుక, మట్టి, భూములను దోచుకున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. సోమవారం స్థానిక వసంతపేటలోని టీడీపీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా పట్టణంలో టీడీపీ కార్యకర్తలు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో నాలుగు పర్యాయాలు కాంగ్రెస్, వైసీపీని ఆదరిస్తూ వచ్చారన్నారు. కడప ఎంపీగా 40 ఏళ్లుగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబాన్ని గెలిపిస్తూ వచ్చారన్నారు. గత పదేళ్లుగా ఎంపీగా ఉన్న అవినాష్‌రెడ్డి హత్యకేసులో నిందితుడిగా తప్పించుకు తిరుగుతున్నాడని.. జిల్లాకు ఒక్కపైసా నిధులు తేలేదన్నారు. వైఎస్ కుటుంబాన్ని ఓడించి ఒక్క పర్యాయం టీడీపీని ఆదరించాలని కోరుతున్నామన్నారు. సమావేశంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొత్తులు ఖరారైన తర్వాతే అభ్యర్థుల ప్రకటన

టీడీపీ-జనసేన పొత్తు ఖరారైన తర్వాతే అభ్యర్థులు ఎవరనేది ప్రకటిస్తారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ప్రొద్దుటూరులో టీడీపీ కార్యాలయం ప్రారంభోత్సవానికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని... దీంతో ఆశావహులు టిక్కెట్లను ఆశిస్తున్నారని తెలిపారు. 8వ తేదీ అమావాస్య అయిపోగానే అభ్యర్థులను అధిష్ఠానం ప్రకటిస్తుందని చెప్పారు. అభ్యర్థులను ప్రకటించాక పార్టీని కొందరు వీడతారనేది అపోహ మాత్రమేనని ..పార్టీని అధికారంలోకి తెచ్చుకునేవరకు, చంద్రబాబును సీఎంగా చేసుకునే వరకు అంద రూ కష్టపడతారని తెలిపారు.

తొందరపడి.. ముందే పూసింది!

- మామిడి తోటలకు చీడపీడలు
- ఎన్ని మందులు వాడినా కనిపించని పిందె
- వాడిపోయిన రైతుల ఆశలు

పూత దశలోనే మామిడి తోటలను ఆశిస్తున్న తెగుళ్లు రైతులు, వ్యాపారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్నాయి. డిసెంబరు తొలివారంలోనే పూతతో కళకళలాడిన తోటల్లో నెలలు గడుస్తున్నా పిందె కనిపించక పోవడంతో ఆందోళన తీవ్రమవుతోంది. మరికొన్ని ప్రాంతాల్లో పూతే లేకపోగా, ఉన్న పూత కూడా తెగుళ్ల కారణంగా రాలిపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


గాలివీడు: నిండుగా పూసిన మామిడి చెట్టు


సంబేపల్లె: పూతకు నోచుకోని మామిడి చెట్టు

గాలివీడు/సుండుపల్లె, ఫిబ్రవరి 5: రాయచోటి నియోజకవర్గంలోని గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం, సంబేపల్లె, రాయచోటి రూరల్ మండలాల్లో దాదాపు 30 వేల ఎకరాల్లో సుండుపల్లె మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో 8 వేల ఎకరాలకుపైగా మామిడి తోటలు ఉండగా, అన్ని మండలాల్లో 60 శాతం పైగా ఏపుగా పూత రావడంతో ఈ ఏడాది దిగుబడులు ఆశా జనకంగా ఉంటాయని రైతులు ఆశపడ్డారు. అయితే, వాతావరణంలో ఏర్పడిన విపరీతమైన మార్పులు, పొగ మంచు కారణంగా పూత రాలిపోవడంతోపాటు బంక ఎక్కువై పిందె నిలబడడం లేదు. దీంతో దిగుబడి పూర్తిగా తగ్గిపోయే పరిస్థితులు ఉన్నాయని అంటున్నారు. కరువు కాటకాల సమయంలో ఆదుకుంటాయనుకున్న మామిడి తోటలతో ఈ సారి కూడా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

నష్టపోనున్న రైతులు, వ్యాపారులు

గత ఏడాది కోతల అనంతరం జూన్‌లో కురిసిన వర్షాలకు మామిడి తోటలకు దుక్కులు, ఎరువులు, మందుల పిచికారీకి వేలాది రూపాయలు ఖర్చు చేసినా, పిందె నిలువలేదని రైతులు చెబుతున్నారు. కాగా,వాతావరణ పరిస్థితులు మామిడి తోటలకు అనుకూలంగా ఉన్నాయని భావించిన పలువురు వ్యాపారులు నవంబర్‌లోనే తోటలను కొనుగోలు చేశారు. మరికొంత మంది పూత వచ్చిన తరువాత మామిడి తోటలను కొనుగోలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో వారు కూడా తీవ్రంగా నష్టపోయే అవకాశం అధికంగా ఉంది.

అప్రమత్తత తప్పనిసరి

పూత రాకుండా ఉంటే 1 లీటరు నీటికి 10 గ్రాములు 13.045 మల్టీకే మందు, ఆర్క మ్యాంగో మందును లీటరు నీటికి ఐదు గ్రాములు కలిపి పిచికారీ చేయాలి. ఎండు పుల్లలు కత్తిరించడం, కలుపు నివారణ చర్యలతో నాణ్యమైన దిగుబడి లభిస్తుంది.

\- సురేశ్‌బాబు, ఉద్యానశాఖ అధికారి

తెగుళ్లతో తీవ్ర నష్టం



7 ఎకరాల్లో దాదాపు 600 మామిడి చెట్లు ఉన్నాయి. ఏడాదికి రెండు లక్షలకుపైగా ఖర్చు పెడుతున్నాం. మూడేళ్లుగా కనీసం పెట్టుబడి కూడా రాలేదు. ఇలాంటి పూత ఇంతకు ముందు చూడలేదు. వాతావరణ మార్పుల కారణంగా పిందె నిలబడడం లేదు.

\- నక్కల యోగాంజుల్‌రెడ్డి

సబ్సిడీలు ఇవ్వాలి



మామిడి సాగుతో కొన్నేళ్లుగా తీవ్రంగా నష్టపోతున్నాం. ఏటికేడు పెట్టుబడి పెరిగిపోతుండగా, కాగా దిగుబడి తగ్గిపోతోంది. ప్రభుత్వం స్పందించి ఎరువులు, పురుగు మందులు, పైపులు, డ్రిప్‌లను కూడా సబ్సిడీపై అందజేసి రైతులను ఆదుకోవాలి.

\- పిచ్చయ్య

పూత సరిగా రాలేదు



12 ఎకరాల్లో మామిడి తోట సాగు చేస్తున్నాను. ఒక్క చెట్టుకు కూడా సరిగ్గా పూత రాలేదు. ఒక్కసారి మందు పిచికారీకి సుమారు రూ.80 వేలు, దున్నకానికి 30 వేలు ఖర్చయింది. పూత రాకపోవడంతో మామిడి రైతుల పరిస్థితి దయనీయంగా మారింది.

\- బాదుల్లా

సస్యరక్షణతో తెగుళ్ల నివారణ

మామిడి తోటల్లో తేనె మంచు పురుగు, మసి, పక్షికన్ను, బూడిద తెగుళ్ల నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 ఎంఎల్ మరికోఫ్లైట్ 2 గ్రాములు చొప్పున 2 లీటర్ల నీటిలో వేసి పిచికారీ చేయాలి. పూత దశలో సోకే తెగుళ్లకు బుప్రోజన్, కంటప్, అజాడిరక్టిన్ పిచికారీ చేయడం ద్వారా తెగుళ్ల బారి నుంచి పంటనురక్షించుకోవచ్చు. మంచి దిగుబడులు సాధించవచ్చు.

\- నాగమణి, ఉద్యానశాఖ అధికారి

కర్రసాము పోటీల్లో పోరుమామిళ్ల ప్రతిభ


కర్రసాములో రజత పతకాలు సాధించిన పోరుమామిళ్ల చిన్నారులు

పోరుమామిళ్ల, ఫిబ్రవరి 5 : నెల్లూరులోని చిల్డ్రన్స్ పార్కులో ఈ నెల 4 వరకు సౌత్ జోన్ కర్రసాము పోటీలు జరిగాయని ఆలిండియా కర్రసాము అసోసియేషన్ ప్రెసిడెంటు హరి, మాస్టర్ నాయబ్‌రసూల్ తెలిపారు. ఈ పోటీల్లో పోరుమామిళ్ల నుంచి సబ్ జూనియర్స్ విభాగంలో వెంకట తేజ శ్రీనిధ్, తన్విక, అయమం, నాగూరుబాషా, అహ్మద్‌లు రజత పతకాలు సాధించారన్నారు.

గండి ఆలయ హుండీ లెక్కింపు


హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న అధికారులు

చక్రాయపేట, ఫిబ్రవరి 5:హుండీలోని కానుకల ద్వారా గండి ఆలయానికి రూ.14, 05,372 ఆదాయం వచ్చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి తెలిపారు. సోమవారం హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. అన్నదానం హుండీ ద్వారా రూ.14,753 నగదు, 8.200 గ్రాముల బంగారం, 520.340 గ్రాముల వెండి వచ్చినట్లు ముకుందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కావలి కృష్ణతేజ, పాలక మండలి సభ్యులు, దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ జనార్దన్, ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఏపీజీబీ మేనేజర్ జనార్దన్, ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఏపీజీబీ మేనేజర్ అశోక్‌కుమార్, పోలీసు సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, కళ్యాణకట్ట క్షురకులు పాల్గొన్నారు.

పెద్ద దర్గాను దర్శించుకున్న సినీ హీరో రామ్‌జక్కల


పెద్దదర్గాలో ప్రార్థన చేస్తున్న రామ్ జక్కల

కడప (ఎర్రముక్కపల్లె), ఫిబ్రవరి 5 : ఈఏపీ 04 రామాపురం చిత్ర హీరో రామ్ జక్కల సోమవారం కడప పెద్ద దర్గాను దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను హీరోగా పరిచయమైన మొదటి సినిమాను విజయవంతం చేశారన్నారు. తాను త్వరలోనే తీయబోయే రెండో చిత్రం కూడా విజయవంతం కావాలని ప్రార్థనలు చేశామని తెలిపారు. తాను తీసే రెండో చిత్రం యువతరాన్ని ఆకట్టుకునే కథతో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు తెలిపారు.

విషం తాగి పోస్టుమాస్టర్ ఆత్మహత్య


శివదస్తగిరి మృతదేహం

రాజంపేటటౌన్, ఫిబ్రవరి 5: విషం తాగి ఓ పోస్టుమాస్టర్ ఆత్మహత్య చేసుకున్నాడు. వైఎస్ఆర్ కడప జిల్లా ఖాజీపేటకు చెందిన ఆలమూరు శివదస్తగిరి (22) రాజంపేట మండలం తాళ్లపాక గ్రామంలో హెడ్‌పోస్టుమాస్టర్‌గా విధులు నిర్వహిస్తుంటాడు. రోజూ తాళ్లపాకకు వచ్చి విధులు వెళుతుండేవాడు. సోమవారం కూడా తాళ్లపాకలో విధులకు హాజరైన ఆయన మధ్యాహ్నం తరువాత గుండ్లూరు రైల్వే బ్రిడ్జి వద్ద విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు మన్నూరు పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించడంతో హెడ్ కానిస్టేబుల్ నందకిషోర్ మృతదేహాన్ని పరిశీలించారు. తాళ్లపాక హెడ్‌మాస్టర్ శివదస్తగిరిగా గుర్తించారు. మృతదేహాన్ని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు. ఆత్మహత్యకు కారణాలపై విచారణ చేస్తున్నామని మన్నూరు పోలీసులు తెలియజేశారు.

డీఐజీని కలిసిన ఎస్పీలు



డీఐజీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్పీలు సిద్ధార్థ కౌశల్, ఎస్పీ కృష్ణారావు

కడప (క్రైం)/రాయచోటి టౌన్, ఫిబ్రవరి 5 :కర్నూలు రేంజ్ నూతన డీఐజీగా బాధ్యతలు చేపట్టిన సీహెచ్ విజయరావును కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్, అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

చోరీ కేసులో ఇద్దరికి జైలు

కొండాపురం, ఫిబ్రవరి 5: మండలంలోని టి.కోడూరు ముత్యాలమ్మ గుడిలో కిరీటం దొంగిలించిన కేసులో జమ్మలమడుగు కోర్టు సోమవారం ఇద్దరికి ఆరునెలలు జైలు శిక్ష విధించింది. కర్నూలు జిల్లాకు చెందిన బోయ హరికృష్ణ ,జగ్నం పుల్లయ్య ఆరు నెలల క్రితం కిరీటం దొంగిలించినట్లు నేరం రుజువు కావడంతో జమ్మలమడుగు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి భార్గవి వారికి 6 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పినట్లు తాళ్లప్రొద్దుటూరు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ఇందుకు కృషి చేసిన కోర్టు కానిస్టేబుల్ సుబ్బరాయుడును సీఐ వేణుగోపాల్, ఎస్సైలు అభినందించారు.

బియ్యం దుకాణంలో చోరీ

బద్వేలు టౌన్, ఫిబ్రవరి 5 : పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయనగర్‌లో ఉన్న పీసీఎంబీ బియ్యం దుకాణంలో ఆదివారం అర్ధరాత్రి దొంగలు పడ్డా రు. దుకాణం తాళం పగుల గొట్టి అల్మారాలోఉన్న రూ.2.40 లక్షలు చోరీ చేశారు. సోమవారం ఉదయం దుకాణం వద్దకు వచ్చిన యజమాని తాళం పగులగొట్టి ఉండడం చూసి లోపలికి వెళ్లి పరిశీలించగా అల్మారాలో దాచిన నగదుతోపాటు, సీసీ కెమెరాల హార్డ్‌డిస్క్‌లు చోరీకి గురైనట్లు తేలింది. సమాచారం అందుకున్న పోలీసులు దుకాణాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. దుకాణ యజమాని మౌలాలీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వరిగడ్డి దగ్ధం


మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

చాపాడు, ఫిబ్రవరి 5: బాణసంచా కారణంగా ఎగసిన నిప్పు రవ్వలు పడడంతో మంటలంటుకుని 5.5 ఎకరాల్లో పండిన వరిగడ్డి దగ్ధమైనట్లు ఖాదర్ పల్లెవాసులు సోమవారం తెలిపారు. ప్రొద్దుటూరు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. కాలిపోయిన వరి గడ్డి విలువ సుమారు రూ.35 వేలు ఉంటుందని బాధితుడు నియతుల్లా తెలిపారు.

ఇంటర్ పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

కడప (ఎర్రముక్కపల్లె), ఫిబ్రవరి 5 : ఇంటర్మీడియట్ 2024 పరీక్ష రుసుమును జరిమానాతో కలిపి చెల్లించేందుకు ఫిబ్రవరి 10వతేదీ వరకు గడువు పొడిగించినట్లు ఆర్ఐవో వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు వారి పరీక్ష రుసుముకు అదనంగా రూ.3వేలు ఫిబ్రవరి 10వతేదీ సాయంత్రం 5గంటల్లోపు చెల్లించాలని సూచించారు. అభ్యర్థులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

లూర్దుమాత ఉత్సవాల్లో దివ్య బలిపూజ

కడప (కల్చరల్) ఫిబ్రవరి 5: లోక రక్షకుడైన యేసుక్రీస్తుకు జన్మనిచ్చిన పరిశుద్ధ రాలు లూర్దుమాత అని చెన్నూరు విచారణ గురువు లక్కినేని పీటర్ ప్రభాకర్ కొనియాడారు. మరియాపురం లూర్దుమాత తిరుణాలలో భాగంగా సోమవారం లూర్దుమాత చర్చిలో వేంపల్లి విచారణ గురువు మెల్ల బాలస్వామి దివ్యబలిపూజ సమర్పించగా పీటర్ ప్రభాకర్ లూర్దుమాత సందేశాన్ని వినిపించారు. లూర్దుమాత యేసు ప్రభువుకు జన్మనివ్వడం ప్రపంచంలో అతిపెద్ద అద్భుతమన్నారు. ప్రజలు ఆ తల్లిపై విశ్వాసంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో మరియాపురం విచారణ గురువు ఫాదర్ బీరుసు రాజా, సహాయ గురువు ఫాదర్ అరుణ్, ఫాదర్ గుడిమె దేవసహాయం, ఫాదర్ చిన్నప్ప,తో పాటుగా పలువురు విశ్వాసులు, చర్చి పెద్దలు పాల్గొన్నారు.

లంచాలిస్తేనే.. ఉద్యోగాలు, బిల్లులు

- డీజిల్ నిధుల దుర్వినియోగం అంటూ ఆరోపణలు
- వాడివేడిగా ఎర్రగుంట్ల కౌన్సిల్ సమావేశం
- నలుగురు కౌన్సిలర్ల రాజీనామా?


రాజీనామా సమర్పిస్తున్న కౌన్సిలర్లు (ఇన్‌సర్ట్) నేలపై కూర్చుని నిరసన వ్యక్తం చేస్తున్న కౌన్సిలర్ ఆలీ

ఎర్రగుంట్ల, ఫిబ్రవరి 5: లంచాలు ఇచ్చిన వారికే ఉద్యోగాలు, బిల్లులు మంజూరు చేస్తూ అధికారులు అవినీతికి పాల్పడుతున్నారంటూ ఎర్రగుంట్ల నగర పంచాయతీ కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. పేరుకే తాము ప్రజా ప్రతినిధులమంటూ ఓ దశలో రాజీనామాలు సైతం సమర్పించారు.

ఎర్రగుంట్ల నగర పంచాయతీ చైర్మన్ ఎం. హర్షవర్ధన్ రెడ్డి అధ్యక్షతన సోమవారం కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 2024-25 కు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులను చదువుతుండగా, గత బడ్జెట్‌లో డీజిల్‌కు కేటాయించిన నిధులు దుర్వినియోగమయ్యాయని కౌన్సిలర్ ఆలీ ఆరోపించారు. డీజిల్ బిల్లులు చూపించిన తర్వాతే బడ్జెట్ వివరాలు చదవాలని పట్టుబట్టారు. ఎంతకూ అధికారులు స్పందించకపోవడంతో కింద కూర్చుని నిరసన తెలిపారు. దీంతో అధికారులు డీజిల్ వినియోగానికి సంబంధించిన బిల్లులు సమర్పించగా, కేవలం ఒక కాంట్రాక్టర్ ఒక ఆటోకు లక్షలాది రూపాయలు క్లైం చేసుకున్నాడని ఆరోపించారు. నచ్చిన వారికి పెద్దపీట వేసి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు లంచాలు తీసుకుని కౌన్సిల్ ప్రమేయం లేకుండానే ఉద్యోగాలు ఇస్తున్నారని కౌన్సిలర్లు ఎరికలరెడ్డి, నాగిరెడ్డి తదితరులు ఆరోపించారు.

● ఎస్సీలమనే చిన్నచూపు:

ఎస్సీ వర్గానికి చెందిన తమను చిన్నచూపు చూస్తున్నారని 1, 2, 3 వార్డుల కౌన్సిలర్లు తేరీసమ్మ, వైస్ చైర్‌పర్సన్ వజ్రాచంద్రకళ, భాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు లేవని చెబుతూ తమ వార్డులో ఒక్క పని కూడా చేయని అధికారులు లంచాలు తీసుకుని బిల్లులు చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల ఓ పెట్రోల్ బంకులో రూ.4లక్షలకు దొంగబిల్లులు తేవడాన్ని తాము సాక్ష్యాధారాలతో నిరూపిస్తామన్నారు. కుక్కలు, పందులు పట్టుకోకుండానే బిల్లులు చేసుకున్నారని ఆరోపించారు. ఆబ్కాస్‌లో ఉద్యోగులను తీసుకునే అంశాన్ని తాము ఆమోదించమన్నారు. ఇకవేళ కౌన్సిల్ ఆమోదిస్తే తాము రాజీనామా చేస్తామని హెచ్చరించారు. తమకు న్యాయం జరగని ఈ సభలో తాము ఉన్నా లేనట్లేనంటూ రాజీనామా ప్రకటించారు. తాను సైతం కౌన్సిలర్ ఆలీకూడా వారికి మద్దతు పలికారు. ఇక్కడ జరుగుతున్న అవినీతిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని, నిజాలు నిగ్గుతేలుస్తామన్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజీ నామా చేసిన వారిని తమ కార్యాలయానికి పిలిపించుకుని చర్చించారు. వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దాంతో వారు తమ రాజీనామాలను వాపసు తీసుకుంటున్నట్లు కౌన్సిలుర్లు విలేకరుల సమావేశం నిర్వహించి తెలియజేశారు.

విభిన్న ప్రతిభావంతులకు అండగా ప్రభుత్వం

- అంధ, బధిర విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ అభిషిక్త్ కిశోర్



అంధ విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

రాయచోటి(కలెక్టరేట్), ఫిబ్రవరి 5: విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ తెలిపారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్‌లో స్పందన హాల్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ఐదుగురు అంధ, బధిర విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.54 వేలు విలువతో మొత్తం రూ.2.70 లక్షల విలువైన ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు అండగా నిలుస్తోందన్నారు. ల్యాప్‌టాప్‌లు పొందిన వారు వాటిని సద్వినియోగం చేసుకొనిఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఒక్కొక్క విద్యార్థిని పరిచయం చేసుకున్నారు. తమకు ల్యాప్‌టాప్‌లు అందజేసిన కలెక్టర్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ రావు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్, జిల్లా సెరికల్చర్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డి, జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు ఆర్‌వీ కృష్ణకిశోర్ పాల్గొన్నారు.

'స్పందన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టండి'


కడప: ప్రజల సమస్యలను వింటున్న అదనపు ఎస్పీ (అడ్మిన్)లోసారి సుధాకర్


రాయచోటి: ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ డాక్టర్ వీబీ రాజ్‌కమల్

రాయచోటిటౌన్, ఫిబ్రవరి 5: స్పందన కార్యక్రమంలో అందే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్ వీబీ రాజ్‌కమల్ జిల్లాలోని పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి పట్టణంలోని జిల్లా ప్రధాన కార్యాలయంలో స్పందన (గ్రీవెన్స్‌డే) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన 45 ఫిర్యాదులను పరిశీలించి, ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి ఫిర్యాదు దారులకు సత్వర న్యాయం చేకూర్చాలన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి పట్ట ప్రకారం పరిష్కారం చూపాలని ఆయా అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్దిత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లాలోని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆయా పోలీస్‌స్టేషన్‌ల పరిధి నుంచి జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన స్పందన ఫిర్యాదులను ఆయా పోలీసు అధికారులు పరిశీలించి వెంటనే వాటిపై విచారించి నివేదికలను జిల్లా కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. స్పందన ఫిర్యాదులపై అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.


కడప (క్రైం): ఫిర్యాదులపై సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ (అడ్మిన్)లోసారి సుధాకర్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఆయన బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. స్పందన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్దీత సమయంలో వాటిని పరిష్కరించి, న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్‌క్రైంకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా ఆన్‌లైన్ వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సైబర్‌క్రైమ్.జీవోవీ.ఇన్ ద్వారా నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ)లో, లేదా టోల్ ఫ్రీ నెంబరు 1930కు ఫిర్యాదు చేయవచ్చని ప్రజలకు సూచించారు.

హెడ్‌కానిస్టేబుల్ సస్పెన్షన్..?

కడప (క్రైం), ఫిబ్రవరి 5 : కడప తాలుకా పోలీసుస్టేషన్‌లో హెడ్ కానిస్టేబులుగా పనిచేస్తున్న వీఎం బాషాను సస్పెండ్ చేసినట్లు సమాచారం. ఇటీవల గూడూరు గ్రామంలోని ఓ స్థలాన్ని మరికొందరితో కలిసి కబ్జాచేయడంతో బాధితుడు శ్రీనివాస రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీఎం బాషా ఆయన సోదరి, మరొకరితోపాటు సబ్ రిజిస్ట్రారుపై కేసు పోలీసులు నమోదు చేశారు. దీనిపై విచారణ చేసిన ఎస్పీ సిద్ధార్థ కౌశల్ వీఎం బాషాను సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. తాలూకా పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న సమయంలో పలువురు బాధితుల నుంచి డబ్బు వసూలు చేశాడని, తమ సమస్యలు పరిష్కరించక పోవడంతో తమ డబ్బులు చెల్లించాలని పలుమార్లు అడిగినా స్పందించకపోవడంతో సోమవారం హెడ్‌కానిస్టేబుల్‌పై వారు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు.

రెండు వర్గాల మధ్య ఘర్షణ ఒకరికి తీవ్ర గాయాలు

కడప (క్రైం), ఫిబ్రవరి 5 : కడప నగరంలోని ఐటీఐ సర్కిల్ సమీపంలో సోమవారం ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో చెమ్ముమియాపేటకు చెందిన సురేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి సురేష్‌కు అదే ప్రాంతానికి చెందిన చికెన్ దుకాణం రఫీ మధ్య కొంతకాలంగా మనస్పర్థలున్నాయి. ఈ క్రమంలో రఫీని మందలించేందుకు సురేష్ తన స్నేహితులతో కలిసి రఫీ వద్దకు వెళుతుండగా రఫీ తన స్నేహితులతో ఎదురుపడ్డాడు. రెండు వర్గాల వారు ఘర్షణకు దిగారు. ఈ దాడిలో సురేష్ తీవ్ర గాయాలపాలు కావడంతో చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించారు.



మలిరెడ్డి సుబ్బారెడ్డి వర్ధంతి సందర్భంగా అన్నదానం


అన్నదానం చేస్తున్న మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), ఫిబ్రవరి 5 : కడప ఓల్డ్ రిమ్స్ ఆదరణ నిరాశ్రయుల వసతిగృహంలో సోమవారం వైఎస్ జగన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మలిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తండ్రి సుబ్బారెడ్డి వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడం ఆ దేవుడు కల్పించిన మహాభాగ్యమని తెలిపారు. ఈ రోజు తన తండ్రి మలిరెడ్డి సుబ్బారెడ్డి వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు.

సరైన జీవనశైలితో మంచి ఆరోగ్యం

చెన్నూరు, ఫిబ్రవరి 5 :ప్రజలు ఆరోగ్యం విషయంలో సరైన జీవనశైలితో నివశించాలని కడప మహిళా డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సలీంబాషా అన్నారు. కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఐదవ రోజైన మంగళవారం మండలంలోని రామనపల్లెలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.

అభివృద్ధి నిర్వీర్యం.. సంక్షేమం అందని ద్రాక్ష

● టీడీపీ నేతలు శ్రీనివాసరెడ్డి, మాధవీరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), ఫిబ్రవరి 5: రాష్ట్రంలో అభివృద్ధి నిర్వీర్యం.. సంక్షేమం అందని ద్రాక్ష అయిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాధవీరెడ్డి ఆరోపించారు. సోమవారం కడప నగరం 11వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి మేనిఫెస్టో కరపత్రాలను అందించారు. టీడీపీ అధికారంలోకి రాగానే సూపర్‌సిక్స్ పథకాలన్నీ అమలు అవుతాయని, వాటికి సంబంధించిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. యువతకు ఉద్యోగాలు రాక పొరుగు రాష్ట్రాల్లో చాలీచాలని జీతాలకు పనిచేస్తూ అష్టకష్టాలు పడుతున్నారని, దానికి కారణం వైసీపీ ప్రభుత్వం కాదా అని నిలదీశారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండరు విడుదల చేస్తామని యువతకు ఉద్యోగాలు ఇస్తామని జగన్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. యువత నిరుద్యోగులు ఈ విషయాన్ని గుర్తెరగాలన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని లోకేశ్ యువతకు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. రాబోవు ఎన్నికల్లో చంద్రబాబుకు పట్టం కట్టాలని కోరారు. నగర అధ్యక్షుడు సానపురెడ్డి శివకొండారెడ్డి, నాయకులు పల్లారాము, శ్రీనివాసరాజు, నరేష్, శ్రీను పాల్గొన్నారు.


బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో శ్రీనివాసరెడ్డి, మాధవీరెడ్డి

టి.చదిపిరాళ్లలో 30 కుటుంబాలు టీడీపీలో చేరిక


టీడీపీలో చేరుతున్న వైసీపీ నాయకులు

కమలాపురం (కడప ఎన్టీఆర్ సర్కిల్), ఫిబ్రవరి 5 :కమలాపురం మండలంలోని టి.చదిపిరాళ్లలో 30 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో భాగంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుత్తా నరసింహారెడ్డి సోమవారం చదిపిరాళ్ల పంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పార్టీలోకి అత్యధిక మంది చేరుతున్నారని ఇది మంచి శుభపరిణామమన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు హయాంలోనే సాధ్యమవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టీడీపీని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. పుత్తాకు నాయకులు కార్యకర్తలతో పాటు ఆయన అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. పార్టీ నాయకుడు చదిపిరాళ్ల వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు టీడీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి పుత్తా సాదరంగా ఆదరించారు. ఎస్సీ కాలనీకి చెందిన ఐదు వార్డు మెంబరు విజయతో పాటు మరికొంత మంది ఉత్సాహంగా పార్టీలో చేరడంతో సందడి నెలకొంది. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఇంటికీ వివరిస్తూ మహిళలను చైతన్యపరుస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో యువ నాయకుడు పుత్తా చైతన్యరెడ్డి, పుత్తా లక్ష్మిరెడ్డి, పుత్తా సాయి నరసింహారెడ్డిలతో పాటు జనసేన, టీడీపీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విభజన హామీలు విస్మరించిన కేంద్రం

కడప (సెవెన్‌రోడ్స్), ఫిబ్రవరి 5 : ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో బీజేపీ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర విభజన హామీలను విస్మరించిందని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది సంవత్సరాల్లో విభజన హామీలు ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. మొన్న బడ్జెట్ సమావేశాల్లో అయినా విభజన హామీలు, ప్రత్యేక హోదా, ఉక్కు ఇందులో ఏ ఒక్కటీ అమలు కాలేదన్నారు.
రాబోవు ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా పాలక ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో నగర అధ్యక్షుడు షేక్, షాకీర్ పాల్గొన్నారు.

పీజీ వైస్ ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసరు షావల్లిఖాన్


షావల్లిఖాన్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), ఫిబ్రవరి 5 : వైవీయూ పోస్టు గ్రాడ్యుయేషన్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చీఫ్ సూపరింటెండెంట్ ఆఫ్ ఎక్స్‌టర్నల్ ఎగ్జామినేషన్ అదనపు చీఫ్ వార్డెన్‌గా ప్రొఫెసరు షావల్లిఖాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వృక్షశాస్త్ర శాఖ ప్రొఫెసరుగా పనిచేస్తున్న షావల్లిఖాన్ ఇది వరకు కళాశాల డెవలప్‌మెంటు కౌన్సిల్‌డీన్‌గా దూర విద్య కేంద్రం వ్యవస్థాపక సంచాలకులుగా అకడమిక్ అఫైర్స్ డీన్‌గా పనిచేశారు. ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ప్రొఫెసర్ పద్మ, రమాదేవి, వినోదిని, డాక్టర్ సుమిత, పార్వతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పలు మండలాల్లో తహసీల్దార్లు బాధ్యతల స్వీకరణ



సీకేదిన్నె తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన భాగ్యలక్ష్మి.. పెండ్లిమర్రి: తహసీల్దార్‌గా చంద్రశేఖర్ వర్మ బాధ్యతల స్వీకరణ

సీకేదిన్నె తహసీల్దారుగా భాగ్యలక్ష్మి

సీకేదిన్నె, ఫిబ్రవరి 5: చింతకొమ్మదిన్నె తహసీల్దారుగా కేటీ బాగ్యలక్ష్మి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దారు నారాయణరెడ్డి చిత్తూరు జిల్లాకు బదిలీ కాగా తిరుపతిజిల్లా పాకాల మండలంలో తహసీల్దారుగా పనిచేస్తున్న బాగ్యలక్ష్మి ఎన్నికల బదిలీల్లో భాగంగా చింతకొమ్మదిన్నెకు వచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

కడప తహసీల్దార్‌గా శివప్రసాద్

కడప(కలెక్టరేట్), ఫిబ్రవరి 5: ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతానని కడప మండల నూతన తహసీల్దారు శివప్రసాద్ పేర్కొన్నారు. సాధారణ ఎన్నికల పక్రియలో భాగంగా చిత్తూరు జిల్లా ఏర్పేడు మండలం నుంచి కడప తహసీల్దారుగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో కానీ, రోజు వారీగా వచ్చే ఫిర్యాదలను కానీ వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను సజావుగా జరిగేలా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కృషి చేస్తాన్నారు. ప్రభుత్వ స్థలాలను కబ్జాకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

వల్లూరుకు అమర్‌నాథ్

వల్లూరు, ఫిబ్రవరి 5: వల్లూరు మండల తహసీల్దారుగా అమర్‌నాథ్ సోమవారం బాధ్యతలు స్వీకరించినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు. అమర్‌నాథ్ చిత్తూరు జిల్లా రొంపిచర్ల మండలానికి తహసీల్దారుగా పనిచేస్తూ ఎన్నికల నేపథ్యంలో భాగంగా వల్లూరు మండలానికి వచ్చారని తెలిపారు. సోమవారం బాధ్యతలు స్వీకరించి అనంతరం స్థానిక కార్యాలయ సిబ్బందితో ఎన్నికల్లో నిర్వహించే అంశాలపై చర్చించారు.

పెండ్లిమర్రికి చంద్రశేఖర్ వర్మ

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 5: పెండ్లిమర్రి మండల తహసీల్దార్‌గా చంద్రశేఖర్‌వర్మ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ ఉదయ భాస్కర్‌రాజు తిరుపతి జిల్లా ఏర్పేడు మండలానికి బదిలీ అయ్యారు. కర్నూలు జిల్లాలో పనిచేస్తున్న ఈయన పెండ్లిమర్రి మండలానికి బదిలీపై వచ్చారు.

తహసీల్దార్‌గా బెన్నిరాజు

చక్రాయపేట, ఫిబ్రవరి 5: తహసీల్దార్‌గా బెన్నిరాజు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేస్తున్న రాజసిహనరేంద్ర చిత్తూరు జిల్లాకు బదిలీ కాగా, చిత్తూరు జిల్లా ఎస్ఆర్‌పురం నుంచి తహసీల్దార్‌గా బెన్నిరాజు చక్రాయపేటలో సోమవారం బాధ్యతలు చేపట్టాడం జరిగింది.

కేంద్ర అభివృద్ధిని ఇంటింటికీ తెలియజేయాలి: బీజేపీ

వేంపల్లె, ఫిబ్రవరి 5: కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం మరియు అభివృద్ధి గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం వేంపల్లె బీజేపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 9,10,11 తేదీల్లో పల్లెకు పోదాం బీజేపీ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించాలని ప్రధాని మోదీ సందేశాన్ని వినిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్ధిపొందిన వారిని కలవాలన్నారు. బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ రామచంద్రారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మహేశ్వరరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మ, మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి చంద్ర పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల పోస్టర్లు విడుదల

చక్రాయపేట, ఫిబ్రవరి 5: మండలంలోని సురభి గ్రామీణ గ్రంథాలయంలో వికసిత భారత్ సంకల్ప కార్యక్రమం సోమవారం బీజేపీ నాయకులు నిర్వహించారు. ఈ సదర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు పోస్టర్ల కరపత్రాలు పులివెందుల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేశ్వర్‌రెడ్డి, బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, జిల్లా బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ సునీల్‌లు విడుదల చేశారు.

వెంకటాపురం వీఆర్‌ఏ ఖాజావలి అనారోగ్యంతో మృతి

వీరపునాయునిపల్లె, ఫిబ్రవరి 5: వెంకటాపురం గ్రామ వీఆర్‌ఏగా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ ఖాజావలి అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఉరుటూరుకు చెందిన సయ్యద్ ఖాజావలి కొన్నినెలలుగా పక్షవాతంతో బాధపడుతున్నారు. వీఆర్‌ఏ ఖాజావలి మృతిచెందిన విషయాన్ని తెలుసుకొని మండల డిప్యూటీ తహసీల్దార్ రాజేష్‌కృష్ణ ఖాజావలి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వీఆర్‌ఏ కుటుంబానికి అండగా ఉంటటామని భరోసా ఇచ్చారు.


మృతదేహాన్ని సందర్శిస్తున్న డీటీ రాజేష్ కృష్ణ

టీడీపీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

సీకేదిన్నె, ఫిబ్రవరి 5: తెలుగుదేశం పార్టీ కమలాపురం పుత్తా నరసింహారెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐటీడీపీ కో ఆర్డినేటర్ బిట్టి ఆది తెలిపారు. పుత్తా నరసింహారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సోషల్ మీడియాలో మరింత యాక్టివ్‌గా ముందుకు పోవాలని తెలిపారు. పుత్తా చైతన్యరెడ్డి ఆదేశాల మేరకు బూత్ ఇన్‌చార్జ్‌లకు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి బూత్‌లో మెజార్టీ వచ్చేలాగా బూత్ ఇన్‌చార్జిలు చురుగ్గా ఉండాలన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి పథకాలు వివరించాలన్నారు.

ఆశాల పెండింగ్ అలవెన్సులు తక్షణమే చెల్లించాలి


మాట్లాడుతున్న వేణుగోపాల్

కడప (మారుతీనగర్), ఫిబ్రవరి 5: రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ఇవ్వాల్సిన పెండింగ్ అలవెన్సు మొత్తాన్ని తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు గుంటి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆశాలు చేస్తున్న లెప్రసీ, మలేరియా, టీబీ, ట్యూబెక్టమీ అలవెన్సులు ఇవ్వకుండా నిలిపేయడం బాధాకరమన్నారు. కరోనా కాలంలో ఆశా కార్యకర్తలు చేసిన కృషికి ఫలితంగా ప్రతినెలా రూ.1000 అదనపు అలవెన్సు ఆరు నెలలపాటు ఇస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కరోనా సమయంలో ప్రకటించిందన్నారు. కరోనా కాలం పూర్తయినా ఇంతవరకూ కరోనా అలవెన్సు రూ.6 వేలు ఇవ్వలేదన్నారు. ఆశాల అలవెన్సు విడుదల చేయాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా ఏ ఒక్క అలవెన్సు పెండింగ్‌లో లేదని, ఎప్పటికప్పుడు అలవెన్సులన్నీ విడుదల చేశామని అధికారులు తెలుపడం దారుణమన్నారు. ఆ అలవెన్సులు ఎక్కడికి పో యాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందుకు స్పందించిన జాయింట్ కలెక్టర్ ఆశాల అలవెన్సులు, సెలవులపై స్పష్టమైన సమాచారం తీసుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మరియమ్మ, కల్పన, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతమ్మ, కోశాధికారి అమ్ములు, ఉపాధ్యక్షురాలు మంజులవాణి పాల్గొన్నారు.

చంద్రబాబుతో టీడీపీ నేత డాక్టర్ మధుసూదన్‌రెడ్డి భేటీ


చంద్రబాబునాయుడితో డాక్టర్ నేలటూరి మధుసూదన్‌రెడ్డి

రాజంపేట, ఫిబ్రవరి 5 : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడితో టీడీపీ నేత, ప్రముఖ దంత వైద్యుడు నేలటూరి మధుసూదన్‌రెడ్డి భేటీ అయ్యారు. సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసానికి వెళ్లి ఆయనతో మాట్లాడారు. అవకాశం వస్తే తనకు ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వాలని కోరారు. లేదంటే వచ్చే ఎన్నికల్లో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, అభ్యర్థుల విజయానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ విజయానికి రాజంపేట, కడప నియోజకవర్గాల్లో పర్యటించి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కాగా ఈయన కడప నగరంలో ఐడెంటిటి డెంటల్ కేర్ హాస్పిటల్‌ను నిర్వహిస్తూ ప్రజలకు దంత వైద్యసేవలు అందిస్తున్నారు.

డీఎస్సీ అభ్యర్థులను మోసం చేసిన వైసీపీ

● తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి శివరామ్


విలేకరులతో మాట్లాడుతున్న శివరామ్

కడప (ఎర్రముక్కపల్లె), ఫిబ్రవరి 5 : డీఎస్సీ అభ్యర్థులను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి నేటపల్లె శివరామ్ తెలిపారు. 25వేల ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే డీఎస్సీ అభ్యర్థులకు వయోపరిమితి 47 సంవత్సరాలకు పెంచాలని కోరారు. సోమవారం కడప నగరం రవీంద్రనగర్ టీడీపీ కార్యాలయంలో ఆయన విలేరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు హడావడిగా అతి తక్కువ పోస్టులతో డీఎస్సీ ప్రతిపాదనను మంత్రిమండలి ఆమోదించడరపై ప్రభుత్వ టక్కుటమారా వేషాలపై ఆయన దుయ్యబట్టారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ఊరిస్తూ కేవలం 6100 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థుల ఆవేదనను దృష్టిలో ఉంచుకుని నోటిఫికేషన్‌లో నేటికి రిటైర్డ్ అవుతున్న ఉపాధ్యాయులను ఇందులో చేర్చి 25వేల పోస్టుల వరకు పెంచాలన్నారు. అలాగే గ్రూప్1, 2 ఇ తర పోస్టులకు మెగా డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు అనుకూలంగా ప్రభుత్వం ప్రకటన చేయాలన్నారు. తెలుగు యువత నాయకులు అఫ్జల్, రెడ్డయ్య , శ్రీను, రాయల్ పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలి

● కమిషనర్ ప్రవీణ్‌చంద్


అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ ప్రవీణ్‌చంద్

కడప (ఎర్రముక్కపల్లె), ఫిబ్రవరి 5 : స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయలో పరిశీలించి పరిష్కరించాలని కమిషనర్ ప్రవీణ్‌చంద్ కార్పొరేషన్ అధికారులకు సూచించారు. సోమవారం కడప మున్సిపల్ కార్పొరేషన్ స్పందన హాలులో ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో 57 అర్జీలు వచ్చాయన్నారు. టౌన్ ప్లానింగ్‌కు సంబంధించి 15 అర్జీలు, ఇంజనీరింగ్ విభాగం 12, రెవెన్యూ 4, హెల్త్ 3, యుపీఏ 6, కడప తహసీల్దారు 1, సచివాలయం 9, ఏపీఎస్పీడీసీఎల్ 2, హౌసింగ్ విభాగం 5 వచ్చాయన్నారు. వాటిని పరిశీలించి సంబంధిత అధికారులకు పంపించడం జరిగిందని వారు నిర్ణయించిన కాలం ప్రకారం అర్జీలు పరిశీలించి పరిష్కరిస్తారని సూచించారు.

'మోదీ హయాంలోనే మన దేశంలో సుపరిపాలన'

కడప (మారుతీనగర్), ఫిబ్రవరి 5:దేశ ప్రధాని నరేంద్ర మోదీ హయాంలోనేమనదేశంలో గత పది సంవత్సరాలుగా కేంద్రంలో సుపరిపాలన సాగుతుందని బీజే పీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి కొనియాడారు. సోమవారం స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తొలుత పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఏపీ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం అనేక నిధులు కేటాయించిందని తెలిపారు. కార్యక్రమంలో కడప పార్లమెంటు కన్వీనరు బొమ్మన సుబ్బరాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, కడప అసెంబ్లీ కన్వీనరు బైరెడ్డి మధుసూదన్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పవన్‌కుమార్, జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, బీజేపీ నాయకులు శాలివాహన, ప్రభుకుమార్, సురేంద్ర, అశోక్ పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాల రాయితీలను వెంటనే విడుదల చేయాలి

● ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్


నిరసన తెలియజేస్తున్న దృశ్యం

కడప (మారుతీనగర్), ఫిబ్రవరి 5: సబ్సిడీ రుణాల రాయితీలను వెంటనే విడుదలచేయాలని ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి.భాస్కర్, కార్యదర్శి ఆర్.ఎన్.రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందుకు నిరసనగా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తల అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో పలువురు ఎస్సీ, ఎస్టీలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి అనేక రంగాలలో ప్రయత్ని స్తున్నారన్నారు. వైసీపీ పాలనలో వైఎస్సార్- జగనన్న బడుగు వికాసం పథకం ద్వారా 45 శాతం రాయితీతో సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తారనే ఆశతో కొందరు పారిశ్రామిక రంగంలోకి ప్రవేశించారన్నారు. కాగా వైసీపీ ప్రభుత్వం సబ్సిడీ, రాయితీలను విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. బహిరంగ సభలలో 'నా ఎస్సీలు, నా ఎస్టీలు' అంటూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రేమాభిమానాలు ఒలకబోయడం తప్ప చేసిందేమీ లేదన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఈ విషయమై చర్చించి సరైన న్యా యం చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తల అసోసియేషన్ నాయకులు శ్రీను సుబ్బరాయుడు, జయవర్ధన్, శివదేవి, జక్కుల నిర్మల, నరసింహరాజు, శంకర్, రాయుడు, వేణు, ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

వ్యక్తి అరెస్టు- మద్యం బాటిళ్ల స్వాధీనం

కడప (క్రైం), ఫిబ్రవరి 5 : కడప నగరం కోటగడ్డ వీధిలో మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్టుచేసినట్లు వన్‌టౌన్ సీఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు కడప కోటగడ్డ వీధికి చెందిన తబ్‌రీజ్ మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో అరెస్టు చేసి అతని వద్ద ఉన్న 40 క్వార్టర్ మద్యం బాటళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

పలువురు తహసీల్దార్లుగా బాధ్యతల స్వీకరణ

ముద్దనూరు... శ్రీనివాసులు



ముద్దనూరు ఫిబ్రవరి5: ముద్దనూరు తహసీల్దారుగా శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నంద్యాల జిల్లా నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ బాధ్యతలు నిర్వహించిన తహసీల్దారు వెంకటేశ్వర్లు అనంతపురం జిల్లా గుమ్మగట్ట మండలానికి బదిలీ అయ్యారు.

మైదుకూరు...మౌర్య భరద్వాజ్



మైదుకూరు, ఫిబ్రవరి 5 : జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారి తహసీల్దారు విధులు నిర్వహించేందుకు బాధ్యతలు చేపట్టారు. రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఈ బదిలీలు జరిగాయి. మైదుకూరు తహసీల్దారుగా ఐఏఎస్ అధికారి జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారి శిక్షణ నిమిత్తం మంత్రి మౌర్య భరద్వాజ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. అదే విధంగా ఎన్నికల విధులు నిర్వహించేందుకు కర్నూలు జిల్లా బేతంచర్ల నుంచి తహసీల్దారు వై.నరేంద్రనాథరెడ్డికూడా సోమవారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

దువ్వూరు...ఉమారాణి



దువ్వూరు తహసీల్దారుగా ఉమారాణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. తహసీల్దారుగా ఉన్న రమణ కుమారి అనంతపురం జిల్లాకు బదిలీకాగా ఆత్మకూరు తహసీల్దారుగా ఉన్న ఉమారాణి బదిలీపై దువ్వూరుకు వచ్చారు.

కొండాపురం...శ్రీనివాసులు



కొండాపురం, ఫిబ్రవరి 5: కొండాపురం తహసీల్దార్ గా సోమవారం శ్రీనివాసులు బాధ్యతలను స్వీకరించారు. ఎన్నికల బదిలీలలో భాగంగా అన్నమయ్య జిల్లా ములకలచెరువు నుంచి ఆయన ఇక్కడికి వచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తహసీల్దార్ పేర్కొన్నారు.

రాజుపాలెం... విజయశ్రీ



రాజుపాలెం, ఫిబ్రవరి 5 : రాజుపాలెం తహసీల్దారుగా సోమవారం విజయశ్రీ బాధ్యతలు చేపట్టింది. కర్నూలు జిల్లా అర్బన్‌లో పనిచేస్తున్న తహసీల్దారు ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఇంద్రాణి అనంతపురం జిల్లాకు బదిలీపై వెళ్లారు.

గోపవరం... రోశన్న



గోపవరం, ఫిబ్రవరి 5 : గోపవరం తహసీల్దారుగా ఎం.రోశన్న సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి జిల్లా నాయుడు పేట మండలంలో పనిచేస్తున్న రోశన్న గోపవరం మండలానికి తహసీల్దారుగా నియమితులయ్యారు. అభివృద్ధి విషయంలో ఆయా శాఖల అధికారులు తమకు సహకరించాలని కోరారు.

చాపాడు...భూషణం



చాపాడు, ఫిబ్రవరి 5: చాపాడు మండల కొత్త తహసీల్దారుగా భూషణం సోమవారం బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం ఆయనను అనంతపురంజిల్లా నుండి గుంతకల్లులో తహసీల్దారుగా పనిచేస్తుండగా చాపాడుకు బదిలీ చేశారు. కలెక్టర్ విజయరామరాజు ఆయనను ఇక్కడ నియమించారు. ఇన్‌చార్జి తహసీల్దారుగా పనిచేస్తున్న డిప్యూటీ తహసీల్దారు యామిని నుంచి ఆయన బాధ్యతలు తీసుకున్నారు. యామిని డీటీగా ఇక్కడే కొనసాగుతున్నారు.

ఖాజీపేట... వెంకటలక్ష్మి



ఖాజీపేట, ఫిబ్రవరి 5: ఖాజీపేట తహసీల్దారుగా సోమవారం ఇ.వెంకటలక్ష్మి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఉదయ భారతి బదిలీపై తిరుపతికి వెళ్లగా కర్నూలుజిల్లా ఆదోనిలో తహసీల్దారుగా పనిచేస్తున్న వెంకటలక్ష్మి ఖాజీపేటకు బదిలీ అయ్యారు.

ప్రొద్దుటూరు...విద్యాసాగర్



ప్రొద్దుటూరు ,ఫిబ్రవరి 5 : ప్రొద్దుటూరు తహసీల్దారుగా విద్యాసాగర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన డోన్ తహసీల్దారుగా వుంటూ ప్రొద్దుటూరుకు వచ్చారు. ఒక్కడ పనిచేస్తున్న తహసీల్దారు నజీర్ అహ్మద్ నంద్యాల జిల్లా ఆళ్లగడ్డకు బదిలీపై వెళ్ళారు.

పోరుమామిళ్ల...శిరీష



పోరుమామిళ్ల, ఫిబ్రవరి 5 : పోరుమామిళ్ల తహసీల్దారుగా శిరీషా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న గంగయ్య బదిలీ కావడంతో చిత్తూరు జిల్లా చంద్రగిరి మండలంలో తహసీల్దారుగా పనిచేస్తున్న శిరీష సోమవారం పోరుమామిళ్ల తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టారు.

29 మద్యం బాటిళ్లు స్వాధీనం

రాజుపాలెం, ఫిబ్రవరి 5 : మండల పరిధిలోని పర్లపాడు గ్రామానికి చెందిన మర్రి భూషణం వద్ద నుంచి 29 క్వార్టర్ మద్యం బాటళ్లు స్వాధీనం చేసుకున్నట్లు తులసి నాగ ప్రసాద్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ముద్దనూరు..: స్థానిక నాలుగు రోడ్ల కూడలి సమీపంలో సోమవారం ఉల్లిక్కిగారి గంగమ్మ అక్రమంగా మద్యం తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు సీఐ దస్తగిరి తెలిపారు. 20 మద్యం బాటిళ్ళు 10 బీరు బాటిళ్ళు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

గ్రామాల్లో ప్రశాంతంగా మెలగాలి

పోరుమామిళ్ల, ఫిబ్రవరి 5 : గ్రామాల్లో ప్రజలు శాంతియుతంగా మెలగాలని ఎస్ఐ మల్లికార్జునరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని టేకూరుపేటలో గ్రామసభలు నిర్వహించారు. ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని మండలంలో గ్రామాల్లో పర్యటించి ప్రజలకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గరాజకీయాలు, గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉండాలని సూచించారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

పోరుమామిళ్ల, ఫిబ్రవరి 5 : మండలంలో 663 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ గీతా థోమాస్‌రెడ్డి సహకారంతో వారి ప్రతినిధులు శ్రీకాంత్‌రెడ్డి ప్రసాద్‌రెడ్డి ఉచితంగా దుస్తులు అందించారు. మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉర్దూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు.

టీడీపీతోనే అన్ని వర్గాల సంక్షేమం





మైలవరం... బి.జంగాలపల్లి గ్రామంలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ ఇన్‌చార్జ్ భూపేశ్‌రెడ్డి భార్య జ్యోతమ్మ, తల్లి దేవగుడి సరస్వతమ్మ, బద్వేలు...తిమ్మరాజుపల్లెలో బాబుష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రొద్దుటూరు... సాంబయ్యగారి వీధి ప్రచారంలో పాల్గొన్న మౌనికారెడ్డి

మైలవరం, ఫిబ్రవరి 5: టీడీపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలతోపాటు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జ్ భూపేశ్‌రెడ్డి భార్య జ్యోతమ్మ, తల్లి దేవగుడి సరస్వతమ్మలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని బి.జంగాలపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా వారు ఇంటింటికి తిరుగుతూ టీడీపీ ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కొండయ్య, పాపిరెడ్డి, సూర్యపెద్దిరాజు, రాజారెడ్డి, యశోద, సరస్వతి, దస్తగిరమ్మ, శీలమ్మ, రాణి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేష్, గోపాల్, కృష్ణయ్య, హసన్, సంజీవ రాయుడు, శ్రీను, చెంద్రాయుడు, కొండారెడ్డి, సంజీవకర్ల, నాగయ్య, శివరామిరెడ్డి, భాస్కర్, మహమ్మద్, పాములేటి, రామచంద్రారెడ్డి, నరసింహ, నారాయణరెడ్డి, నాగేశ్వరరావు, జగన్‌మోహన్‌రెడ్డి, రవీంద్రా, తదితరులు పాల్గొన్నారు.

బద్వేలు రూరల్..: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం అధికారంలోకి రావడం తథ్యమని బొజ్జ అరుణ, తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు మాచుపల్లె లక్ష్మీదేవి, పోరుమామిళ్ల మాజీ సర్పంచ్ హబీబున్నీసా పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని నక్కలగండి, ఓగూరుకొట్టాలు, తిమ్మరాజుపల్లె తదితర గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుగ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవికుమార్‌రెడ్డి, కుమార్, బీరం రాజు, తిరుమలయ్య, రామరాజు, నారాయణ, జయరాములు, వెంకటేశ్వర్‌రాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు..: వైసీపీతో రాష్ట్రం అన్ని విధాలా పతనమైందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌రెడ్డి సతీమణి మౌనికారెడ్డి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాంబయ్యగారి వీధిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్యారెంటీల కరపత్రాలను పంపిణీచేశారు. కార్యక్రమంలో ప్రవీణ్‌రెడ్డి సోదరి హరితారెడ్డి, 35 వవార్డు ఇన్‌చార్జ్ సుబ్బు, 37 గంగాధర్, 41 శూలం శివప్రసాద్, మధుబాబు, నాగవేణి తాటిశ్రీను ఆవుల దస్తగిరి పాల్గొన్నారు.

కలసపాడు..: టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బొజ్జ రోశన్న అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం పిడుగుపల్లె, ముద్దంవారిపల్లెలో ఇంటింటికీ తిరిగి టీడీపీ కరపత్రాలు పంచుతూ మేనిఫెస్టో గురించి వివరించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, ఉపాధ్యక్షుడు పట్టాభిరెడ్డి, ప్రధాన కార్యదర్శి భద్రయ్య, బూత్‌కన్వీనరు సిద్దు, రామసుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, రామయ్య, చిరంజీవి, మాజీ సర్పంచ్ సుబ్బిరెడ్డి, క్రిష్టారెడ్డి, సీనియర్ నాయకుడు నాగేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ సిద్ధయ్య, నారాయణరెడ్డి, రామాంజనేయరెడ్డి, నాగేంద్ర, మాజీ ఎంపీటీసీ రవి, పోలిరెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కలసపాడులో కరపత్రాలు అందిస్తున్న టీడీపీ నాయకులు

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

బద్వేలు, ఫిబ్రవరి 5: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో విద్యానగర్, పూసలవాడ సచివాలయాల వద్ద ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ పార్టీ పట్టణ నాయకులు ముడియం చిన్ని మాట్లాడుతూ సుందరయ్య కాలనీ, జ్యోతిబసుకాలనీ, పూసలవాడ, ఐలమ్మ కాలనీలలో అనేక మంది పేదలు నివసిస్తున్నారని, చాలీచాలని వేతనాలతో జీవిస్తున్న పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు నాగార్జున, ఆంజనేయులు, బాలగురయ్య, రాయప్ప పాల్గొన్నారు.

ఓటు అడిగే హక్కు జగన్‌కు లేదు : కుంచం

జమ్మలమడుగు, ఫిబ్రవరి 5: ముఖ్యమంత్రికి రాష్ట్రంలో తిరిగి ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని రాయలసీమ రాష్ట్ర సమితి అధ్యక్షుడు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి విమర్శించారు. సోమవారం ఉదయం జమ్మలమడుగులోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం కోసం ఆస్తులు కాపాడుకోవడానికి, కేసులు మాఫీ చేసుకోవడానికి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేశారన్నారు. పాదయాత్రలో ప్రజలకు ఎక్కడ వెళ్లినా అన్ని హామీలు ఇచ్చారన్నారు. లేనిపోని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన తాడేపల్లె ప్యాలెస్‌లో ఉంటూ సలహాదారులతో పరిపాలన చేసిన జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ప్రజలు తరిమికొడుతారన్నారు.

అక్రమ కట్టడాలను తొలగించాలి : సీఐటీయూ

జమ్మలమడుగు, ఫిబ్రవరి 5: జమ్మలమడుగు మండలంలోని మోరగుడి గ్రామం రాములపేట వద్ద నుంచి కోవెలకుంట్ల ప్రధాన రోడ్డు వరకు రంగునీళ్ల కాలువ ఆక్రమణకు గురైందని, అక్రమ కట్టడాలను తొలగించాలని సీఐటీయూ పట్టణ కార్యదర్శి దాసరి విజయ్ డిమాండ్ చేశారు. సోమవారం మోరగుడిలోని రంగునీళ్ల కాలువ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అలాగే కాలువలో జంబు పెరిగి దుర్గందం వెదజల్లుతోందన్నారు.కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు రజకుల ఫిర్యాదు

ఎర్రగుంట్ల, ఫిబ్రవరి 5: మహాత్మానగర్ వంకపోరంబోకు స్థలంలో తాము నిర్మించు కున్న తొట్లను తొలగించి ఆక్రమించుకుంటున్నారని కమిషనర్ రామక్రిష్ణయ్యకు సోమవారం ఫిర్యాదు చేశారు. కులవృత్తికోసం అక్కడి తొట్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నామని, కాని కొందరు ఎలాంటి అనుమతి లేకున్నప్పటికీ తొట్లను తొలగించి అక్కడ శ్మశానాన్ని నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదు చేశారు. వెంటనే ఈ విషయంపై విచారణ చేసి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో ఎం.రాముడు,రామాంజినేయులు, చెంద్రాయుడు ఉన్నారు.

ఆర్టీసీ బస్‌షెల్టర్ ప్రారంభం

ఎర్రగుంట్ల, ఫిబ్రవరి 5: ఎర్రగుంట్లనగరపంచాయతీలోని బాలికల ఉన్నతపాఠశాల సమీపంలో ఆర్టీసీబస్సు రిక్వెస్ట్ స్టాప్ షెల్టర్‌ను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి, చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. మెయిన్‌బజార్‌కు బస్‌స్టాప్ లేకపోవడంతో బస్సులు ఆపకుండా వెళుతున్నాయని స్థానికులు ఎప్పటినుంచో ఫిర్యాదులు చేస్తున్నారు. బస్‌స్టాపింగ్ కోసం ఎమ్మెల్యే డిపోమేనేజర్‌తో మాట్లాడి ఎమ్మెల్యే ఒప్పించారు. అయితే ఇక్కడ బస్‌షెల్టర్ నిర్మించేందుకుస్థానికంగా ఉన్న గోవిందప్ప ముందుకొచ్చి నిర్మించడంతో ఇకపై తప్పనిసరిగా ఆపుతామని డిపోమేనేజర్ మల్లికార్జునరెడ్డి తెలిపారు.

టీడీపీ ఆధ్వర్యంలో భారీ బైకు ర్యాలీ

పోరుమామిళ్ల, ఫిబ్రవరి 5 : టీడీపీ ఆధ్వర్యంలో భారీ మోటరు బైకు ర్యాలీ నిర్వంచారు. సోమవారం ఎంపీటీసీ కల్వకూరి రమణ టీడీపీలో చేరుతున్న సందర్భంగా పోరుమామిళ్లలో యువత భారీ సంఖ్యలో బైకు ర్యాలీ నిర్వహించారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితీష్ రెడ్డి కలిసి సీటీఆర్ కాంప్లెక్స్ వరకు బైకులు, ఆటోలలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్త డీఎస్పీకి పలువురు నేతలు సన్మానం

జమ్మలమడుగు, ఫిబ్రవరి 5: జమ్మలమడుగు పోలీసు సబ్‌డివిజన్ అధికారిగా ఆదివారం సాయంత్రం చంద్రగిరి నుంచి బదిలీపై వచ్చిన టీడీ యశ్వంత్ కొత్త డీఎస్పీగా పదవీ బాధ్యతలు చేపట్టారు. సోమవారం ఉదయం నుంచి నియోజకవర్గంలోని ఆ ప్రాంతాలకు చెందిన పలువురు నాయకులు డీఎస్పీని కలిశారు. మరికొందరు డీఎస్పీ యశ్వంత్‌ను కలిసి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేష్, మర్రిప్రకాశం, పాలాజీ చిన్నవెంకటస్వామి, మహేష్‌నాయుడు, సునీల్, శ్రీనివాసులు, పుష్పరాజు, తదితరులు పాల్గొన్నారు.

జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకోవాలి

బద్వేలు, ఫిబ్రవరి 5: బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్1 తరపున దత్తత గ్రామమైన చిన్నకేశంపల్లెలో నిర్వహించిన స్పెషల్ క్యాంపు సోమవారం నాటికి 5వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా యూనిట్ సమన్వయకర్త దొరస్వామి నాయక్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉమాకాంత్ మాట్లాడుతూ గృహ వినియోగంలో విద్య, ఉపాధి , ఆర్థిక అంశాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వెంకటసుబ్బారెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది , వలంటీర్లు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

ఖాజీపేట, ఫిబ్రవరి 5: ఖాజీపేట బస్టాండు కూడలిలో సంగటి దేవకుమార్(56) అనే వ్యక్తి గుండెపోటుతో మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని పుల్లూరు దళితవాడకు చెందిన దేవకుమార్ వ్యక్తిగత పని నిమిత్తం సోమవారం రాత్రి బస్టాండుకు వెళ్లి పనిపూర్తి చేసుకుని మెడికల్ షాపునకు వెళ్లి మందులు తీసుకుని బయటికి రాగానే అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. దానిని గమనించిన ఇరుగు పొరుగువారు 108కు సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది మృతి చెందినట్లు నిర్ధరిం చారు. అయితే బంధువులు మాత్రం బతికే ఉన్నాడని చెన్నూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మృతుడి భార్య కుప్పకూలిపోవడంతో ఆమెను మైదుకూరు ప్రవేటు ఆసుపత్రికి తరలించారు.

కేంద్ర అభివృద్ధిని ఇంటింటికీ తెలియజేయాలి

వేంపల్లె, ఫిబ్రవరి 5: కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం మరియు అభివృద్ధి గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం వేంపల్లె బీజేపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 9,10,11 తేదీల్లో పల్లెకు పోదాం బీజేపీ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించాలని ప్రధాని మోదీ సందేశాన్ని వినిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ రామచంద్రారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మహేశ్వరరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మ, మండల శాఖ అధ్యక్షుడు సునీల్‌కుమార్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి చంద్ర, మహేష్‌రెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు ప్రక్రియ ఆకస్మిక తనిఖీ

గోపవరం, ఫిబ్రవరి 5 : మండలంలో గోపవరం, బేతాయపల్లె గ్రామంలో ఈ పంట నమోదు ప్రక్రియకు ఆకస్మిక తనిఖీ చేయడంతో పాటు ఇప్పటికే నమోదైన రైతుల రికార్డులను సూపర్‌వైజరు చెక్ చేసి రికార్డు చేసుకోవడం జరిగిందని ఎం.నాగరాజు వ్యవసాయ సంచాలకులు తెలిపారు. ఫిబ్రవరి 15లోగా ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని, అలాగే పీఎం కిసాన్ లబ్ధికి కూడా ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సహాయకులు విజయకుమార్, వలంటీర్లు పాల్గొన్నారు.

ఈకేవైసీ తప్పక చేయించాలి

ముద్దనూరు ఫిబ్రవరి5: మండలంలోని పంట సాగుచేసిన రైతులతో తప్పక ఈకేవైసీ చేయించాలని ఏవో వెంకటకృష్ణారెడ్డి ఆర్బీకే సిబ్బందికి సూచించారు. స్థానిక వ్యవసాయ క్షేత్రం సోమవారం ఆర్బీకే సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూరైతులకు ఎటుంటి సమస్య రాకుండా వందశాతం ఈకేవైసీ పూర్తిచేయాలన్నారు.ఈ నెల 15 వ తేదీ వరకు గడువు పొడగించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

కొండాపురం, ఫిబ్రవరి 5: మండలంలోని పలు పాఠశాలలను డిప్యూటీ డీఈవో కృష్ణప్ప తనిఖీ చేశారు.లర్న్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ క్రింద మండలంలోని చౌటిపల్లె జడ్పీ హైస్కూల్ ,గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు,ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు ఓబులేసు,రామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణపై తహసీల్దారుకు ఫిర్యాదు

చాపాడు, ఫిబ్రవరి 5: మండల కేంద్రమైన చాపాడులోని నాలుగు రోడ్ల కూడలి వద్ద ప్రొద్దుటూరు వైపు వెళ్లే జాతీయ రహదారి పక్కన ఉన్న స్థలం ఆక్రమణకు గురైందని ఆ గ్రామానికి చెందిన శ్రీపతి నాగన్న, శ్రీపతి సుబ్బయ్య, కిశోర్ సోమవారం తహసీల్దారు భూషణానికి ఫిర్యాదు చేశారు. రోడ్డు పక్కన ఒకటిన్నర సెంట్లు స్థలాన్ని బస్టాప్ నిర్మించేందుకు కేటాయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇందులో సెంటు స్థలాన్ని వారు ఆక్రమించుకున్నారని పేర్కొన్నారు. కాగా పోలీసుల బందోబస్తుతో సర్వేయర్ సాయిలత సోమవారం కొలత వేశారు. ఈ కొలతలో వారు ఆక్రమించుకున్నట్లు తేలిందని సర్వేయర్ పేర్కొన్నారు.

మానసిక వికలాంగులకు అన్నదానం

జమ్మలమడుగు, ఫిబ్రవరి 5: జమ్మలమడుగులోని జ్యోతి మనోవికాస కేంద్రంలో ఉన్న మానసిక వికలాంగులకు, వృద్ధులకు సోమవారం అన్నదానం ఏర్పాటు చేశారు. జమ్మలమడుగు క్రైస్ట్ చర్చి ఆల్‌ఇండియా టు క్రిస్టియన్ కౌన్సిల్ ట్రస్టు కడప డిస్ట్రిక్ట్ ఉమెన్స్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ఫౌండర్ జయశాలి, పీడీ సుందర్‌రావు మంచి స్ఫూర్తినిచ్చే సలహాలు అందించారు.సభ్యులు రమ్య, గాయత్రి, నరేంద్ర, సుభాష్, జ్యోతి, ఆనంద్, చంద్రమోహన్ పాల్గొన్నారు.

‘టీడీపీ ప్రభంజనాన్ని ఎవరూ అడ్డుకోలేరు’

పోరుమామిళ్ల, ఫిబ్రవరి 5 : టీడీపీ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరని చంద్రబాబునాయుడే మరలా సీఎం కావాలని ప్రజలు కోరుతున్నారని బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ యువనేత రితీష్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం పోరుమామిళ్ల మండలంలోని కమ్మవారిపల్లెలో వైసీపీ ఎంపీటీసీ కల్వకూరి రమణతో పాటు టేకూరుపేట మాజీ సర్పంచ్ తిరుమలకొండారెడ్డి, రఘురామిరెడ్డితో పాటు సుందరయ్యకాలనీ, ఎస్టీకాలనీ, నర్సింగపల్లె, టేకూరుపేటప్రాంతాల్లో వైసీపీకి చెందిన 300 కుటుంబాలవారు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువ నేత రితీష్‌రెడ్డి, టీడీపీ ఇన్‌ఛార్జ్ బొజ్జ రోశన్న సమక్షంలో సీసీఆర్ కాంప్లెక్స్‌లోని ఫంక్షన్ హాలులో టీడీపీలో చేరారు. ఈ సారి బద్వేలులో టీడీపీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్‌లు చెరుకూరి చెన్నరాయుడు, సాదనకారి రంతు, టీడీపీ మండల అధ్యక్షుడు నగరి భైరవప్రసాద్, జనసేన ఇన్‌చార్జ్ రమేష్, పోరుమామిళ్ల సర్పంచ్ యనమల సుధాకర్, కల్వకూరి నడిపి వెంకటసుబ్బయ్య, కలవకూరి చిన్న వెంకటసుబ్బయ్య, కొండా రామక్రిష్ణారెడ్డి, ఇమాంహుసేన్, సీతాబాలాజీ, సీతా వెంకటసుబ్బయ్య, ఎస్ఎంబాషా, తిరుమలశెట్టి సుబ్బారావు, మల్లికార్జునరెడ్డి, కల్వకూరి రమేష్, బండి ఓబులేసు, పెద్దిరెడ్డి వెంకటరెడ్డి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జమ్మలమడుగు..: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని కన్నెలూరు గ్రామం 9వ వార్డులో సోమవారం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి పర్యటించారు. కన్నెలూరు గ్రామస్థులు ఆహ్వానం మేరకు భూపేశ్‌రెడ్డి పలువురిని టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారు సుబ్బరాయుడు, రామాంజనేయులు, వీరభద్రయ్య, సుబ్బరాయుడు, పుల్లయ్య, కళావతి, రమణమ్మ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, నవనీశ్వరరెడ్డి, దేవగుడి యూత్ బృందం కొండయ్య, దస్తగిరి, మునిస్వామి, దేవేంద్రరెడ్డి, దారిశెట్టి శ్రీను, సురేష్, కిశోర్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

● మైలవరం మండలం వేపరాల గ్రామానికి చెందిన పలువురు జమ్మలమడుగు టీడీపీ కార్యాలయం వద్దకు వచ్చి భూపేశ్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువాను పలువురు కప్పుకున్నారు. చేరిన వారిలో అరుణ్‌కుమార్, ఓబుళకృష్ణయ్య, సుబ్బరాయుడు, ఓబుళపతి, మల్లేశ్వరి, చంద్ర ఓబుళమ్మ, లింగమ్మ, లక్ష్మీదేవి, నాగలక్ష్మి, కవిత తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటకృష్ణ, జంబాపురం రమణారెడ్డి, రాజారెడ్డి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల..: మండలంలోని కవలకుంట్ల లోని ఎస్సీ కాలనీలో వైసీపీకి చెందిన 50 కుటుంబాలు యువనేత రితీష్‌కుమార్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు నగరి భైరవ ప్రసాద్, కొండా రామక్రిష్ణారెడ్డి, కల్వకూరి రమణ, రామసుబ్బారావు, కల్వకూరి చిన్న వెంకటసుబ్బయ్య, విజయభాస్కర్, పి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



పోరుమామిళ్ల...మాజీ ఎమ్మెల్యేవిజయమ్మ, రితీష్ ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరుతున్న 300 కుటుంబాలు



జమ్మలమడుగు టీడీపీ కార్యాలయంలో కండువా కప్పి ఆహ్వానిస్తున్న భూపేశ్‌రెడ్డి